# అంతర, బాహ్యజనిత బలాలు.. భూ చలనాలు

## భూ చలనాలు

**భూస్వరూపాలపై ప్రభావం చూపే బలాలు**
1. అంతర్జనిత బలాలు
2. బాహ్య జనిత బలాలు

**అంతర్జనిత బలాలు రెండు రకాలు**
ఎ. డయాస్ట్రోపిక్ బలాలు
బి. ఆకస్మిక అంతర్జనిత బలాలు
- డయాస్ట్రోపిక్ బలాలు మళ్లీ రెండుగా విభజించారు

**1) ఖండోద్భవ చలనాలు**
- ఊర్ధ్వ చలనాలు
- అధః చలనాలు


**2) పర్వతమాలో ధ్రువ చలనాలు**
- తన్యతా బలాలు
- పగుళ్లు, భ్రంశాలు
- సంపీడన బలాలు
- వార్స్, వళులు
- భూ అంతర్భాగంలో జరిగే వివిధ కారణాల వల్ల అనేక బలాలు పనిచేస్తూ ఉంటాయి. ఈ బలాల వల్ల భూ పటలంలో చలనాలు సంభవిస్తాయి. వీటినే భూ చలనాలు అంటారు.
- ఈ భూ బలాలు భూ స్వరూపాలపై చాలా విధాలుగా ప్రభావాన్ని చూపుతాయి.

**భూ స్వరూపాలపై ప్రభావం చూపే బలాలు**
- భూ స్వరూపాలు మార్పును ప్రభావితం చేసే బలాలను రెండు రకాలుగా విభజించవచ్చు. అవి

**1. అంతర్జనిత బలాలు**
- ఈ బలాలు భూ అంతర్భాగంలో జనిస్తాయి. ఈ బలాల వల్ల పర్వతాలు, పీఠభూములు, భూకంపాలు ఉద్భవిస్తాయి. ఈ బలాలకు కావాల్సిన శక్తి భూమి అంతర్భాగం నుంచి లభ్యమవుతుంది

**2. బాహ్య జనిత బలాలు**
- ఈ బలాలు భూ ఉపరితలం మీద జన్మించి, ఉపరితలం మీదనే ప్రభావాన్ని చూపుతాయి. బాహ్యజనిత బలాలకు కావాల్సిన శక్తి సూర్యుని నుంచి లభిస్తుంది

**సంపీడన బలాలు**
- ఈ బలాలు అభిముఖంగా పనిచేస్తే దాన్ని సంపీడనం అంటారు. ఈ సంపీడనం వల్ల ముడత పర్వతాలు ఏర్పడతాయి. యురేషియా ఫలకం ఇండియన్ ఫలకాల సంపీడనం వల్ల ముడత పర్వతాలైన హిమాలయాలు ఉద్భవించాయి.




**అంతర్జనిత బలాల వల్ల ఏర్పడే నిర్మాణాలు**
- ఈ బలాలు భూపటలాన్ని విచ్ఛిన్నం చేస్తాయి.
- ఈ విచ్ఛిత్తి అగ్ని శిలల మీద కంటే అవక్షేప శిలల మీద, రూపాంతర ప్రాప్తి శిలల మీద ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే అవక్షేపశిలలు, రూపాంతర శిలలు దాదాపు సమాంతరంగా ఉంటాయి.
- చిన్నబలం వల్ల కూడా ఇవి విచ్ఛిన్నం అవుతాయి.
- ఇవి రెండు రకాలు
1. భూపటలం వంగడం
2. భూపటలంలో భగ్నాలు ఏర్పడటం
- ఈ రెండింటి వల్ల ఏర్పడే భూ స్వరూపాలు త్వరగా బాహ్యజనిత బలాలకు గురవుతాయి.

**భూపటలం వంగడం**
- డయాస్ట్రోపిక్ బలాలు ఒక ప్రదేశాన్ని పైకి లేపినప్పుడు ప్రదేశంలో విశాలమైన కలశం ఏర్పడుతుంది.
- ఈ కలశాల వ్యాసం సాధారణంగా 160 నుంచి 325 కి.మీ వరకు ఉంటుంది
- అలాకాకుండా ఈ బలాలు దిగువకు పనిచేసినప్పుడు పెద్ద పరివాణాలు ఏర్పడతాయి.
- ఈ పరివాణాలు తర్వాత అవక్షేపాలతో నిండిపోతాయి

**భూ అపనతి**
- ఒక విశాలమైన ప్రదేశంలో సంకోచ ప్రక్రియ జరిగినప్పుడు అక్కడ ఉండే వందల కొలది మందం ఉన్న అవక్షేపాల శిలల పైకి వచ్చి అపనతి వంటి రూపాలగా ఏర్పడుతుంది
- ఇది చాలా విశాలమైన ప్రదేశాన్ని ఆక్రమించి ఉంటుంది. దీన్నే భూ అపనతి అంటారు.
- ఉదాహరణకు అమెరికాలో దక్షిణ డకోటా వద్ద గల బ్లాక్ హిల్

**భూ అభినతి**
- అనేక వేల అడుగుల అవక్షేపాలు సంచలనం చెంది కింది వైపునకు తగ్గిపోతూ ఉంటే దాన్ని భూ అభినతి అంటారు.
- భూ అపనతులు, అభినతులు, హిమాలయ ఆల్ప్స్ పర్వతాల్లో కనిపిస్తాయి.

**వళులు**
- భూపటలంలోని కదలికల వల్ల జనించే శక్తులకు లోబడి శిలలు వంగిపోయి ముడతలు పడి ఉంటాయి. ఈ ముడుతలనే వళులు అంటారు.
- ఇలా ముడుతలు పడటానికి కారణం పార్శ్వ సంపీడన బలాలు హిమాలయ ప్రాంతాల్లో బాగా కనిపిస్తాయి. వళుల్లో అపనతులు, అభినతులు ఒక దాని తరువాత మరొకటి కనిపిస్తాయి.

## ఆర్.ఆర్.బి, గ్రూప్స్ ప్రత్యేకం
### జాగ్రఫీ

**ఆకస్మిక అంతర్జనిత బలాలు**
- ఈ రకమైన బలాల వల్ల భూకంపాలు, అగ్నిపర్వతాలు ఏర్పడతాయి.
- భూకంపాలు – భూమిలోని రాతి పొరలు ఒక్కసారిగా స్థాన భ్రంశం చెందడం వల్ల భూమి పైభాగం కంపిస్తే దాన్ని భూకంపమని అంటారు.
- అగ్ని పర్వతాలు – భూ అంతర్భాగం నుంచి శిలా ద్రవం బయటికి వచ్చి ముఖద్వారం చుట్టూ ఘనీభవించి శంఖు ఆకార పర్వత నిర్మాణంగా ఏర్పడుతుంది. దీన్నే అగ్ని పర్వతం అని అంటారు.
- పీఠభూములు – శిలాద్రవం భూపటంలోని చీలికల ద్వారా బయటకు వచ్చి ఘనీభవనం చెంది లావాపీఠభూములు ఏర్పడతాయి.

**ప్రధాన భూ స్వరూపాలు**
- భూమి కదలికల వల్ల శిలలు, ముడతలు, పగుళ్ల వంటి క్రియలు జరుగుతాయి. ఇవే భూకంపాలు, అగ్నిమయ చర్యలకు కారణమవుతాయి.
- సాధారణంగా పార్శ్వ కదలికలు ముడుతలను కలిగిస్తే ఊర్ధ్వ–అధోః ముఖ కదలికలు ఖండ పర్వతాలను, పగులు లోయలను ఏర్పరుస్తాయి. వీటితో పాటుగా పీఠభూములు, మైదానాలు కూడా ఏర్పడతాయి.
- భూమి ఉపరితల సహజ స్వరూపాన్నే భూస్వరూపం అంటారు.
- భూ స్వరూపం ఏర్పడటానికి రెండు ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. భూ స్వరూప నిర్మాణ కారణాల్లో మొదటిది విరూప కారకాల బలాలు రెండోది అలా ఏర్పడిన భూస్వరూపాలపై నిర్విరామంగా పనిచేసే బాహ్యజనిత బలాలు
- ఇవి ఎప్పటికప్పుడు భూస్వరూపాల్లో మార్పులు తెస్తూ ఉంటాయి. మనకు కనిపించే ప్రస్తుత భూస్వరూపాలు ఈ రెండు బలాలు పనిచేయడం వల్ల ఏర్పడిన పరిణామ స్వరూపాలు

## భూ స్వరూపాలు మూడు రకాలు

1. ప్రాథమిక భూ స్వరూపాలు – ఖండాలు, మహాసముద్రాలను ప్రాథమిక భూ స్వరూపాలుగా పేర్కొంటారు.
2. ద్వితీయ భూ స్వరూపాలు పలకల కదలికల వల్ల భూమి అంతర్భాగంలో ఏర్పడే పీడనం, సర్దుబాట్లు చలనాల వల్ల ఏర్పడే భూ స్వరూపాలు. అంతర్జనిత బలాల వల్ల ఏర్పడుతాయి.

**ఉదా.** పర్వతాలు, పీఠభూములు, అగ్ని పర్వతాలు, పగులు లోయలు, ద్వీప వక్రతలు

3. తృతీయ భూ స్వరూపాలు – బాహ్యజనిత బలాలైన ప్రకృతి శక్తుల వల్ల క్రమక్షయం, రవాణా, నిక్షేపణ జరిగి ఏర్పడే నవీన భూ స్వరూపాలు

**ఉదా.** జలపాతాలు, యూ ఆకారపు లోయలు, డెల్టాలు, నిక్షేపణ మైదానాలు, బీచ్‌లు, శిలాతోరణాలు

- ఉన్నతి, నిర్మాణం ఆధారంగా చేసుకొని భూస్వరూపాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

1. పర్వతాలు 2. పీఠభూములు
3. మైదానాలు

**పర్వతాలు**
- పర్వతం గ్రీకు పదం అయిన ఓరోస్ నుంచి సంగ్రహించారు. ఈ పదాన్ని గిల్బర్ట్ అనే అమెరికా భూ శాస్త్రజ్ఞుడు మొదటిసారి ఉపయోగించారు
- పర్వతం – ఏదైనా ఖండ భాగం పరిసర ప్రాంతాలకంటే ఎత్తుగా ఉండి, నిటారు వాలును కలిగి ఉంటే దాన్ని పర్వతం అంటారు.
- శాలిస్‌బరి – ఈయన ప్రకారం పర్వతం అంటే ఉన్నత భూమి అయి దాని శృంగం ప్రాంతం సన్నగా ఉంటుంది.

**ప్రొఫెసర్ ఫిన్చ్**
- ఈయన ప్రకారం ఖండభాగం సముద్ర మట్టం నుంచి 1000 మీ ఎత్తు కలిగి, వాలు క్షితిజ సమాంతర తలానికి 25 నుంచి 35 డిగ్రీలు కలిగి ఉంటే దాన్ని పర్వతం అంటారు. ఇంతకంటే తక్కువ ఎత్తు కలిగి ఉంటే వాటిని కొండలు అని పిలుస్తారు. భారతదేశంలో పర్వతం అంటే 900 మీటర్లు ఎత్తు కలిగిన వాటిని అంటారు.

**పర్వతాలకు సంబంధించి నిర్వచనాలు**
- పర్వత గొలుసు
- కొన్ని పర్వత శ్రేణులు, వ్యవస్థ కాలంతో సంబంధం లేక ఒక దిశలో ఏర్పడితే వాటిని పర్వత గొలుసు అంటారు.

**కార్డిల్లెరా**
- చాలా పర్వత గొలుసులను కలిపి కార్డిల్లెరా అంటారు. పర్వతాలకు సంబంధించి ఇది ఉన్నతమైనది ఇది స్పానిష్ పదం
- కార్డిల్లెరా కొన్ని పర్వత శ్రేణుల సమూహం
- మొదట స్పెయిన్ దేశస్థులు, ఆండీస్ పర్వత పంక్తులకు ఈ పేరు పెట్టారు. తర్వాత రాకీ పర్వత పంక్తులకు కూడా దీన్ని ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో కార్డిల్లెరా ప్రాంతాలు నాలుగు ఉన్నాయి.

**ఉత్తర అమెరికా కార్డిల్లెరా ప్రాంతం**
- ఇక్కడి రాకీ పర్వతాలు సిర్రా మడ శ్రేణి, బేసిన్ శ్రేణి, అలస్కా, బ్రిటిష్ కొలంబియా తీర ప్రాంతం కేఫ్ – సిర్రా నెపడా తీర ప్రాంతం పర్వత శ్రేణులున్నాయి.

**ఆండీస్ కార్డిల్లెరా పర్వత ప్రాంతం – దక్షిణ అమెరికా**
- దక్షిణ యూరప్‌లోని కార్డిల్లెరా ప్రాంతం
- ఇందులో కార్పేథియన్, ఆల్ప్స్ ప్రాంతం, ఉత్తర ఆఫ్రికాలోని పర్వత ప్రాంతాలు

**ఆసియాలో కార్డిల్లెరా ప్రాంతం**
- ఇందులో హిమాలయ, కున్‌లున్, టియాన్‌షాన్, హిందూకుష్, కాకసస్ పర్వత ప్రాంతా లు ఉన్నాయి.

**రిడ్జ్**
- భ్రంశాల వల్ల, వళుల (ముడుతల) వల్ల ఏర్పడిన ఒంటరి ఖండ భాగాన్ని రిడ్జ్ అంటారు. ఒకవైపు నిటారు వాలు ఉంటుంది.

**శిఖరాలు**
- శైథిల్య ప్రక్రియ, వికోషికరణను ఎదుర్కొని నిలిచిన ఎత్తయిన భాగాలు. ఇవి డోమ్స్‌గా పిరమిడ్స్‌గా సూది రూపాలతో ఉంటాయి. వీటి ఆకారం ఆ ప్రాంతంలోని శిలా నిర్మాణంపై ఆధారపడి ఉంటుంది.

**పర్వత నిర్మాణంలో దశలు**
1. భూ అభినతి దశ
2. ఓరోజనిక్ దశ
3. ఎపిరోజనిక్ దశ

**పర్వత నిర్మాణానికి కారణ భూతాలైన బలాలు**
- ముఖ్యంగా మూడు ఉన్నాయి
1. అగ్ని పర్వత క్రియాశీలత
2. భేదక క్రమక్షయం
3. భూపటంలో చలనాలు
- సాధారణంగా పర్వత నిర్మాణానికి పైన చెప్పిన బలాల్లో ఏవో రెండు లేదా మూడు గానీ ఏకకాలంలో పనిచేయడం కారణంగా ఈ క్లిష్టమైన పర్వత నిర్మాణం జరుగుతుంది.

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐటీడీసీలో...

**ఇండియన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 26
- **పోస్టులు:** డీజీఎం, మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్, అసిస్టెంట్ కంపెనీ సెక్రటరీ
- **విభాగాలు:** హెచ్‌ఆర్, ఈవెంట్స్, లీగల్, హోటల్ ఆపరేషన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:** https://itdc.co.in/careers

### ఐఐఎఫ్‌సీఎల్‌లో..

**ఐఐఎఫ్‌సీఎల్ ప్రాజెక్ట్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 14
- **వెబ్‌సైట్:** https://www.iifclprojects.in

### ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో...

**ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 15
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ (హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్)
- **అర్హతలు:** హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్/ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 25
- **వెబ్‌సైట్:** www.ntpc.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్స్ : ఎంబీఏ స్పెషల్, నీట్ బాటనీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# టాంజానికా సరస్సు ఏ ఖండంలో ఉంది?

## పోటీ పరీక్షల ప్రత్యేకం
### కరెంట్ అఫైర్స్

1. ఫోర్బ్స్ ఇండియా లీడర్‌షిప్ అవార్డులు 2025లో ఐకాన్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు ఎవరికి లభించింది?
1) సౌరవ్ గంగూలీ
2) ఎన్. శ్రీనివాసన్
3) జై షా 4) రాహుల్ ద్రవిడ్
2. రంజీట్రోఫీ 90వ ఎడిషన్ ఏ జట్టు గెలుచుకుంది?
1) ముంబయి 2) కర్ణాటక
3) విదర్భా 4) సౌరాష్ట్ర
3. దేశ ఆర్థికవృద్ధిలో మహిళల పాత్రపై నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక పేరు?
1) Womens Empowerment through financial Inclusion
2) From borrowers builders through financial in Indias financial growth story
3) Financial Growth and womens participation
4) Womens Financial literacy and empowerment
4. ప్రధాని మోదీ గుజరాత్‌లోని ఏ నగరంలో ప్రత్యేకమైన వన్యప్రాణుల సంరక్షణ రక్షణ, పునరావాస కార్యక్రమం అయిన వంతారాను ప్రారంభించారు?
1) జామ్‌నగర్ 2) జునాగఢ్
3) భావ్‌నగర్ 4) ఆనంద్
5. జాతీయ ఆరోగ్య మిషన్ కోసం ఏర్పాటు చేసిన మిషన్ స్టీరింగ్ గ్రూప్ 9వ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్రమంత్రి?
1) జితేందర్ సింగ్ 2) అమిత్‌షా
3) సర్బానంద సోనోవాల్
4) జేపీ నడ్డా
6. ఇటీవల ఉరుగ్వే నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
1) కైర్ స్టార్మర్
2) యమందు ఒర్సీ
3) ఫ్రెండ్ మెర్జ్
4) పెడ్రో సాంచెజ్ పెరెజ్
7. ఆసియా, పసిఫిక్‌లోని మూడు రోజుల 12వ ప్రాంతీయ 3ఆర్, సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్ ఎక్కడ నిర్వహించారు?
1) ఇండోర్ 2) జబల్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్
8. దేశంలో మహిళా వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి ఏ మంత్రిత్వ శాఖ 'స్వావలంబిని' కార్యక్రమాన్ని ప్రారంభించింది?
1) నైపుణ్య అభివృద్ధి, ఎంట్రప్రెన్యూర్‌షిప్ శాఖ
2) మహిళా, బాలల అభివృద్ధి శాఖ
3) ఆర్థిక శాఖ
4) వాణిజ్య, పరిశ్రమల శాఖ
9. 2025, ఫిబ్రవరిలో జరిగిన మొత్తం యూపీఐ లావాదేవీ ఎంత?
1) 19.99 బిలియన్లు
2) 16.73 బిలియన్లు
3) 16.11 బిలియన్లు
4) 17.25 బిలియన్లు
10. ఏ దేశంలో ఆంగ్లం అధికారిక భాషగా ప్రకటించారు?
1) స్పెయిన్ 2) యూఎస్ఏ
3) ఇంగ్లండ్ 4) పోర్చుగల్
11. దేశంలో టెస్లా తన మొదటి షోరూమ్‌ను ఎక్కడ ప్రారంభించనుంది?
1) ఢిల్లీ 2) బెంగళూరు
3) చెన్నై 4) ముంబయి
12. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా వరుసగా ఏడోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) కపిల్ సిబల్ 2) హరీశ్ సాల్వే
3) కుమార్ మిశ్రా
4) రంజన్ గొగోయ్
13. 300 వన్డేలు ఆడిన 7వ భారత క్రికెటర్ ఎవరు?
1) రోహిత్ శర్మ 2) విరాట్ కోహ్లీ
3) శుభ్‌మన్ గిల్ 4) హార్దిక్ పాండ్యా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 3 | 3. 2 | 4. 1 |
| 5. 4 | 6. 2 | 7. 3 | 8. 1 |
| 9. 3 | 10. 2 | 11. 4 | 12. 3 |
| 13. 2 | | | |

1. హేమకుండ్ సాహిబ్ గురుద్వారా ఏ రాష్ట్రం లో ఉంది?
1) పంజాబ్ 2) ఉత్తరప్రదేశ్
3) ఉత్తరాఖండ్ 4) హర్యానా
2. వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన స్టీవ్ స్మిత్ ఏ దేశానికి చెందినవాడు?
1) భారత్ 2) ఇంగ్లండ్
3) ఆస్ట్రేలియా 4) దక్షిణాఫ్రికా
3. 42వ జాతీయ సీనియర్ రోయింగ్ చాంపియన్‌షిప్ ఏ ప్రదేశంలో నిర్వహించారు?
1) పాట్నా 2) చెన్నై
3) భోపాల్ 4) కోల్‌కతా
4. 2025 చివరి నాటికి రక్షణ సహకారంపై భారత్‌లో ఏ దేశం అవగాహన ఒప్పందంపై సంతకం చేయనుంది?
1) ఫ్రాన్స్ 2) బెల్జియం
3) యునైటెడ్ కింగ్‌డమ్
4) జర్మనీ
5. ఎయిమ్స్ ప్రారంభించిన 'పయోధ' ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
1) To Provide Nutrition to Pregnant women
2) To Provide Pasteurized donor human milk to critically ill Preterm bodies
3) To Develop Vaccines for Newborns
4) To Promote Breast Feeding Awareness
6. చంద్రునిపై విజయవంతంగా దిగిన రెండో ప్రైవేటు వ్యోమనౌక ఏది?
1) Blu Ghost
2) Nava-C
3) Peregrine Lunar Lander
4) Chandrayaan-3
7. ట్యాంక్ టరెట్‌లను అభివృద్ధి చేస్తున్న దేశ స్వదేశీ లైట్‌ట్యాంక్ ప్రోగ్రామ్ పేరు ఏమిటి?
1) Arjun MK–II
2) K.9 vajra
3) Zorawar
4) Bhishma T–90
8. ట్రిబ్యునల్ సంస్కరణల చట్టం 2021 ప్రకారం సెంట్రల్ ట్రిబ్యునళ్ల కోసం సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీకి ఎవరు నేతృత్వం వహిస్తారు?
1) ప్రధాని
2) భారత ప్రధాన న్యాయమూర్తి/సీజేఐ నామినేట్ చేసిన సుప్రీంకోర్టు జడ్జి
3) కేంద్ర న్యాయశాఖ మంత్రి
4) ట్రిబ్యునల్ చైర్‌పర్సన్
9. ఏ అంతర్జాతీయ బ్రాండ్ దిల్జిత్ దోసాంజ్‌ను గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది?
1) అడిడాస్ 2) ప్యూమా
3) నైకీ 4) లెవైస్
10. ఏ రెండు కంపెనీలకు 'నవరత్న' హోదా మంజూరు చేశారు?
1) BHEL, ONGC
2) IRCTC, IRFC
3) NTPC, SAIL
4) HAL, BEL
11. అంతర్జాతీయ నిరాయుధీకరణ, వ్యాప్తి నిరోధక అవగాహన దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
1) మార్చి 3 2) మార్చి 4
3) మార్చి 1 4) మార్చి 5
12. జుంగా తెగ ఏ రాష్ట్రంలో నివసిస్తుంది?
1) జార్ఖండ్ 2) ఛత్తీస్‌గఢ్
3) ఒడిశా 4) ఏపీ
13. కేన్స్ ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న భారత గ్రాండ్ మాస్టర్ ఎవరు?
1) అర్జున్ ఇరిగేసి 2) డి. గుకేశ్
3) ఆర్.ప్రజ్ఞానంద 4) పి.ఇనియాన్


**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 1 | 4. 2 |
| 5. 2 | 6. 4 | 7. 3 | 8. 2 |
| 9. 4 | 10. 2 | 11. 2 | 12. 4 |
| 13. 3 | | | |

1. ఈవై ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2024ను ఎవరు అందుకున్నారు?
1) తిలక్ మెహతా 2) నితిన్ కామత్
3) కేవీ కామత్ 4) రితేశ్ అగర్వాల్
2. యూఎస్ నుంచి దేశ ప్రధాన దిగుమతి వర్గం ఏమిటి?
1) మినరల్ ఫ్యూయల్స్ అండ్ ఆయిల్స్
2) ఎలక్ట్రికల్ మిషనరీ
3) డిఫెన్స్ ఎక్విప్‌మెంట్
4) మ్యూజిక్ పరికరాలు
3. ఇటీవల మరణించిన ఫ్రెడ్ స్టోల్లే ఏ క్రీడతో సంబంధం కలిగి ఉన్నాడు?
1) గోల్ఫ్ 2) టెన్నిస్
3) బిలియర్డ్స్ 4) ఫుట్‌బాల్
4. నైట్ ఫ్రాంక్ వెల్త్ రిపోర్ట్ 2025 ప్రకారం 2024 నాటికి అధిక నికర విలువ గల వ్యక్తుల జనాభా పరంగా దేశ ర్యాంక్ ఎంత?
1) 2 2) 3 3) 4 4) 5
5. MISHITI పథకం కిందివాటిలో దేనికి సంబంధించినది?
1) నైపుణ్యాభివృద్ధి
2) గ్రామీణాభివృద్ధి
3) మడ అడవుల పునరుద్ధరణ
4) మౌలిక సౌకర్యాల అభివృద్ధి
6. ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025కు ఏ నగరాన్ని హోస్ట్‌గా ఎంపిక చేశారు?
1) న్యూఢిల్లీ 2) కోల్‌కతా
3) చెన్నై 4) బెంగళూరు
7. నోబెల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అని పిలిచే ప్రిట్జ్‌కర్ ప్రైజ్ 2025 ఎవరికి లభించింది?
1) కేపీ సింగ్ 2) పూర్ణిమ దేవి
3) లీ కీయంగ్ 4) లియు జియకున్
8. వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ సమ్మిట్ 2025ను ఎవరు ప్రారంభించారు?
1) అమిత్ షా 2) రాజ్‌నాథ్ సింగ్
3) మనసుఖ్ మాండవీయ
4) భూపేంద్ర యాదవ్
9. టాంజానికా సరస్సు ఏ ఖండంలో ఉంది?
1) ఆఫ్రికా 2) దక్షిణామెరికా
3) యూరప్ 4) ఆస్ట్రేలియా
10. దేశంలో ప్రధానమంత్రి శ్రమయోగి మంథన్ యోజన ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2019
3) 2018 4) 2020
11. బ్యాంకింగ్ వ్యవస్థ ఆహారేతర క్రెడిట్ వృద్ధి జనవరి 2025 నాటికి ఎంత శాతం క్షీణించింది?
1) 11.5 శాతం 2) 12.5 శాతం
3) 15.5 శాతం 4) 16.5 శాతం
12. ఏ రాష్ట్ర ప్రభుత్వం 'ముఖ్యమంత్రి ఏకల్ మహిళా స్వరోజ్ గార్ యోజన ఉపాధి పథకాన్ని' ప్రారంభించింది?
1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
3) రాజస్థాన్ 4) ఉత్తరాఖండ్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 2 | 4. 3 |
| 5. 3 | 6. 3 | 7. 4 | 8. 4 |
| 9. 1 | 10. 2 | 11. 2 | 12. 4 |



1. జాతీయ రోప్‌వేస్ అభివృద్ధి కార్యక్రమం పర్వతమాల పరియోజన కింద ఏ రాష్ట్రంలో రెండు ప్రధాన రోప్‌వే ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది?
1) హిమాచల్ ప్రదేశ్
2) బీహార్ 3) పశ్చిమబెంగాల్
4) ఉత్తరాఖండ్
2. మహిళల భద్రత కోసం ప్రాజెక్ట్ హిఫాజిత్‌ను ప్రారంభించిన రాష్ట్రం ఏది?
1) హర్యానా 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) పంజాబ్
3. వివిధ దేశాల్లో ఉగ్రవాద ప్రభావాన్ని కొలిచే గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2025లో భారత్ ఎంత స్థానంలో ఉంది?
1) 10 2) 12
3) 14 4) 24
4. అంతర్జాతీయ మహిళా దినోత్సవ 2025 థీమ్ ఏమిటి?
1) Invest in Women Accelerate Progress
2) Gender Equality today for a Sustainable tomorrow
3) Accelerate action calls for Rapid advancements in Gender Equality
4) I am Generation Equality Realizing womens Rights
5. ప్రపంచ సుస్థిర అభివృద్ధి సదస్సు 2025 ఎక్కడ జరిగింది?
1) న్యూఢిల్లీ 2) బెంగళూరు
3) పాట్నా 4) కోల్‌కతా
6. ఇండియాలో ఏఐ కంప్యూటర్ పోర్టల్‌ను ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి?
1) అశ్విని వైష్ణవ్
2) రాజ్‌నాథ్ సింగ్
3) పబిత్ర మార్గెరిటా 4) అమిత్ షా
7. ప్రపంచ బ్యాంక్ ప్రకారం 2047 నాటికి అధిక ఆదాయ స్థితిని సాధించడానికి భారత్ ఏ సగటు వృద్ధి రేటుతో వృద్ధి చెందాలి?
1) 6.5 శాతం 2) 7.0 శాతం
3) 7.8 శాతం 4) 8.5 శాతం
8. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్పుల్ ఫెస్ట్–2025ను ప్రారంభించారు. రాష్ట్రపతి భవన్ సహకారంతో ఏ ప్రభుత్వ సంస్థ ఈ ఫెస్ట్‌ను నిర్వహించింది?
1) సాంస్కృతిక శాఖ
2) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ
3) సామాజిక న్యాయ, సాధికారత శాఖ
4) హోం శాఖ
9. కాగిత రహిత, డిజిటల్ శాసన ప్రక్రియను రూపొందించడానికి నేషనల్ ఈ–విధాన్ అప్లికేషన్‌లో చేరిన 28వ శాసన సభగా ఢిల్లీ అవతరించింది. NEVAను అమలు చేసిన మొదటి రాష్ట్రం ఏది?
1) మణిపూర్ 2) మిజోరం
3) నాగాలాండ్ 4) మేఘాలయ
10. 'సీ డ్రాగన్ 2025' అనే వ్యాయామాన్ని ఏ దేశం నిర్వహించింది?
1) యునైటెడ్ స్టేట్స్ 2) జపాన్
3) ఆస్ట్రేలియా 4) ఇండియా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 4 | 3. 4 | 4. 3 |
| 5. 1 | 6. 1 | 7. 3 | 8. 3 |
| 9. 2 | 10. 1 | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

